ప్రజాశక్తి
బుధవారం 19 జూన్ 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు

వాలంటీర్ల పరిధి పెంపు!

- కొత్త నియామకాలపై సందిగ్ధం
- గుంటూరు,పల్నాడు జిల్లాల్లో 5883 ఖాళీలు
- ఎన్నికల ముందు రాజీనామాలతో ఉపాధికి ముప్పు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం తెచ్చిన వాలంటీర్ల వ్యవస్థలో సమూల మార్పులు చేయాలని నూతన ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం విధుల్లో ఉన్న వాలంటీర్ల పరిధిని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. వీరికి వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. ఈ మేరకు వారి పరిధిని పెంచనున్నట్టు తెలిసింది.

ఎన్నికల ముందు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 5883 మంది తమ సర్వీసులకు రాజీనామా చేశారు. వీరి స్థానంలో మూడు నెలలుగా ఎవర్నీ నియమించలేదు. ఈనెల 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో కొత్త వారిని నియమించే అవకాశం లేదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఈ వ్యవస్థ కొనసాగిస్తామని చెబుతున్నా పలు మార్పులు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. రెండు జిల్లాల పరిధిలో రాజీనామా చేసిన 5883 మంది తాము వైసిపి నేతల ఆదేశం మేరకు ఆవేశంలో రాజీనామా చేశామని తిరిగి తమను విధుల్లోకి తీసుకోవాలని టిడిపి ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు. అయితే రాజీనామా చేసిన వారిని ఉపేక్షించేది లేదని, సర్వీసులో ఉన్న వారిని కొనసాగిస్తామని పలువురు మంత్రులు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో జులై ఒకటి నుంచి వాలంటీర్ల ద్వారా తిరిగి లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు ఇంటింటికి పంపిణీ చేయాలని యోచిస్తున్నారు. ఇందుకోసం ప్రస్తుతం విధుల్లో ఉన్న వారి ద్వారానే పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు.

గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో గుంటూరు జిల్లాలో 7810 మంది, పల్నాడు జిల్లాలో 8112 మంది వాలంటీర్లు విధుల్లో ఉన్నారు. కొత్త నియామకాలపై త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తారని ఈలోగా ప్రస్తుతం ఉన్నవాలంటీర్ల పరిధి పెంచుతారని అధికారవర్గాలు తెలిపాయి. అంతేగాక వాలంటీర్లకు ప్రస్తుతం ఉన్న పదవ తరగతి విద్యార్హతను ఇంటర్‌కు, వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 42 ఏళ్లకు మార్చాలని యోచిస్తున్నట్టు తెలిసింది. అంతేగాక ప్రస్తుతం గ్రామాల్లో 50 ఇళ్లకు ఒకరు, పట్టణాలు, నగరాల్లో 100 ఇళ్లకు ఒకరు చొప్పున వాలంటీర్‌లు ఉన్నారు. గ్రామాల్లోనూ 100 ఇళ్లకు ఒకరిని నియమించాలని పట్టణాల్లో ఈ సంఖ్యను 200 ఇళ్లకు ఒకరిని నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాజకీయ వత్తిడితో రాజీనామా చేసిన 5883 తాము తొందరపడి నష్టపోయామని ఆవేదనతో ఉన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీన ఫించన్లను వాలంటీర్ల ద్వారా ఇవ్వరాదని ఎన్నికల కమిషన్ నిర్ణయించడంతో వైసిపి నాయకులు వీరిచేత రాజీనామా చేయించారనే విమర్శలు వచ్చాయి. ఎన్నికల విధుల్లో పాల్గొనాలంటే వాలంటీర్లు కొనసాగరాదని ఎన్నికల కమిషన్ స్పష్టం చేయడంతో వేలాది మంది చేత రాజీనామా చేయించారు. మళ్లీ తామే అధికారంలోకి వస్తామని, మిమ్ములను తిరిగి సర్వీసులో కొనసాగిస్తామని వైసిపి నాయకుల మాటలు నమ్మి తాము నష్టపోయామని రాజీనామా చేసిన వాలంటీర్లు వాపోతున్నారు.

పురిట్లోనే శిశువు, కొద్దిసేపటికి తల్లి మృతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రసవ సమయంలో శిశువు మృతి చెందడంతోపాటు కొద్ది సేపటికి తల్లీ మృత్యువాత పడిన ఘటన విజయపురిసౌత్‌లో మంగళవారం చోటుచేసుకుంది. దీనిపై మృతురాలి బంధువుల ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. బాధితుల కథనం ప్రకారం.. విజయపురిసౌత్‌లోని డౌన్ మార్కెట్‌కు చెందిన కారే పావని (21) 9వ నెల గర్భిణి. మొదటిసారి గర్భవతి అయిన పావని ఇప్పటి వరకూ సాధారణ వైద్య పరీక్షలను స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలోనే చేయించుకున్నారు. అనారోగ్య సమస్యలేమీ వైద్యులు ముందుగా చెప్పలేదు. ఈ క్రమంలో సోమవారం రాత్రి నొప్పులు వస్తుండడంతో పావనిని 7-8 గంటల మధ్య విజయపురిసౌత్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. అయితే అప్పుడే ప్రసవం కాదని వైద్యులు చెప్పడం, మరోవైపు పావని పరిస్థితిని, వైద్యసిబ్బంది తీరును గమనించిన ఆమె బంధువులు పావనిని మాచర్లలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్తామని చెప్పారు. అయితే అవసరమేమీ లేదని వైద్యసిబ్బంది చెప్పడంతో మిన్నకున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో పావనికి సిజేరియన్ ద్వారా పురుడు పోయగా జన్మించిన శిశువు మృతి చెందింది. పావనికి రక్తస్రావం బాగా అవుతుండడంతో కొద్దిసేపటికే ఆమెకూడా అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీంతో ఆమెను 108లో మాచర్లకు తీసుకెళ్లే ప్రయత్నం చేయగా కొద్దిసేపటికి మృతి చెందారు. దీంతో మృతురాలి బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. సరైన వైద్యం చేయకపోవడం, కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని, అంబులెన్స్ సైతం ఫోన్ చేసిన గంటకుగాని రాలేదని మండిపడ్డారు. మాచర్ల రూరల్ సిఐ కె.సురేష్, విజయపురిసౌత్ ఎస్ఐ పట్టాభి రామయ్య సంఘటనా స్థలికి చేరుకొని మృతురాలి కుటుంబీకులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పట్టాభి రామయ్య తెలిపారు.

అన్న క్యాంటీన్ల పున:ప్రారంభానికి చర్యలు : జెసి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అన్న క్యాంటీన్ల పున:ప్రారంభానికి తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్ నుండి జూమ్ ▶ 2లో

65 వేల కౌలుగుర్తింపు కార్డుల లక్ష్యం

- సంతకం పెట్టినంత మాత్రాన భూ యజమాని హక్కులకేమీ ఇబ్బంది రాదు
- పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి - అధికారులతో జెసి సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కౌలురైతులకు పంటల సాగుదారు హక్కు పత్రం (సిసిఆర్‌సి కార్డులు) మంజూరు చేసేందుకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రణాళికలు సిద్ధం చేశామని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. భూ యజమాని హక్కులకు భంగం కలగకుండా కౌలురైతుకు సిసిఆర్‌సి కార్డులు ఇవ్వడానికి పంట సాగుదారు హక్కుల చట్టం-2019 వచ్చిందని తెలిపారు. దీని ప్రకారం సాగుదారుకు భూమిపై హక్కులు లభించవని, కౌలుదారులకు ఇచ్చే పథకాలు, పంట రుణం, పంట బీమా, సబ్సిడీ పథకాలు, పంట కొనుగోలుకు మాత్రమే కార్డు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్డు కాలపరిమితి 11 నెలలు మాత్రమేనని, ఈ కార్డుపై సాగుదారు బ్యాంకు నుండి రూ.1.60 లక్షల వరకు హామీలేని రుణాలను పొందొచ్చని తెలిపారు. పంట రుణం పూర్తి భాధ్యత సాగుదారునిదేనని, భూ యజమానిపైగాని, ఆ భూమిపైగాని ఎలాంటి భారమూ ఉండదని స్పష్టం చేశారు. సాగుదారు హక్కు పత్రంపైన భూ యజమాని సంతకము పెట్టడం వల్ల అతని హక్కులేమీ కౌలుదారుకు బదిలా కాబోవని తెలిపారు. దరఖాస్తుపై భూ యజమాని, సాగుదారు, విఆర్ఒ సంతకాలు చేస్తే సరిపోతుందని, దరఖాస్తు చేసుకున్న మూడ్రోజుల్లో కార్డు లభిస్తుందని తెలిపారు. ఈ ఏడాది పల్నాడు జిల్లాలో 65 వేల మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులను రెవెన్యూ, వ్యవసాయ శాఖల ద్వారా మంజూరు చేయాలని ఉన్నతాధికారులు ▶ 2లో

తెనాలిలో వాన బీభత్సం

- విరిగిపడిన చెట్లు.. తెగిపడిన విద్యుత్ తీగలు
- నిలిచిన వాహనాలు, విద్యుత్ సరఫరా

నందివెలుగు గుంటూరు రోడ్డులో తెగిబడిన విద్యుత్ తీగలు

చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో విరిగిపడ్డ చెట్టు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం కురిసిన భారీ వర్షం, బలమైన గాలులు బీభత్సం సృష్టించాయి. సాయంత్రం మూడు గంటల సమయంలో ఆకాశం మేఘావతమై ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది. దాదాపు గంటపాటు కురిసిన వర్షానికి పట్టణం జలమయమైంది. నెహ్రూ రోడ్డులో కోటి నాగయ్య వైద్యశాల నుంచి రజకచెరువు పార్క్ వరకు రోడ్డుపై ద్విచక్ర వాహనాలు మునిగిపోయేంతగా నీరు నిలిచింది. ఎఎస్ఎన్ కళాశాల పెట్రోల్ బంక్ నుంచి లక్ష్మీ డీలక్స్ వరకు కూడా అదే పరిస్థితి. బోస్ రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి సీతాంబ హోటల్ వరకు, చినరావూరు పార్కు దగ్గర రావి చెట్టు నుండి రైల్వే గేట్ వరకు, బుర్రిపాలెం రోడ్డులో జండా చెట్టు నుంచి అర కిలోమీటర్ వరకు భారీగా వర్షపు నీరు చేరింది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్ల చోధకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షానికి ముందు వీచిన ఈదురు గాలులకు తెనాలి-విజయవాడ మెయిన్ రోడ్డులో నందివెలుగు వద్ద చెట్టు విరిగి రోడ్డుపై పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ▶ 2లో

సమన్వయంతో పనిచేయండి

పోలీసు సిబ్బందికి పల్నాడు ఎస్పీ ఆదేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా పోలీసుల గౌరవాన్ని మరింతగా పెంచాలని సిబ్బందికి పల్నాడు జిల్లా ఎస్పీ మలికా గర్గ్ సూచించారు. చిలకలూరిపేటలోని పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్లను మంగళవారం సందర్శించిన ఎస్పీ పోలీస్ స్టేషన్ క్వార్టర్స్, సిబ్బంది సంక్షేమంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా నమోదైన కేసుల్లో అరెస్టు చేయాల్సిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించామని, అరెస్టయిన వారిలో రౌడీషీట్లు ఓపెన్ చేయాలనే వారిపైనా ప్రతిపాదనలు పంపాలని చెప్పామని అన్నారు. మహిళా కానిస్టేబుళ్లు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ పోలీసుల గౌరవాన్ని పెంచాలని సూచించామన్నారు. పట్టణంలోని ప్రధానంగా ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఆదేశించామన్నారు. గంజాయి అమ్మినా, కొన్నా, తాగినా సహించబోమని హెచ్చరించారు. అనంతరం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో 2004లో మావోయిస్టుల దాడిలో మరణించిన సిఐ ఆర్.ప్రసాదు, సిబ్బందికి నివాళులర్పించారు.

తెనాలి విజయవాడ రోడ్డుపై విరిగిపడిన చెట్లు

నందివెలుగు కూడలిలో విరిగిపడిన హోర్డింగ్

తెనాలిలో వాన బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడింది. నందివెలుగు కూడలిలో ఏర్పాటుచేసిన భారీ హోర్డింగ్ విరిగిపడింది. నందివెలుగు నుంచి గుంటూరు మార్గంలో ఎరుకలపూడి అడ్డరోడ్డు వద్ద విద్యుత్ లైన్లు తెగి రోడ్డుపై పడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సుల్లోని ప్రయాణికులు దిగి నందివెలుగు నడిచి వెళ్లారు. విద్యుత్ సిబ్బంది తక్షణమే స్పందించి సరఫరా నిలిపివేసి, విద్యుత్ పునరుద్ధరణ చర్యల్లో నిమగ్నమయ్యారు. సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు బలమైన గాలులు వీచాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడటమే కాకుండా విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు రంగంలోకి దిగారు. పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకున్నామని, రెండు గంటలలోపే పరిస్థితిని చక్కదిద్దినట్లు విద్యుత్ డిఈ బి.అశోక్ కుమార్ తెలిపారు. మొత్తంగా గంట పాటు కురిసిన వర్షం, వీచిన గాలులకు చెట్లు విరిగిపడడం, విద్యుత్ తీగలు తెగిపడడం ప్రజలను భయాందోళనలకు గురిచేసింది.

ప్రజాశక్తి - చేబ్రోలు

మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో పాటుగా వీచిన గాలులతో కొత్త రెడ్డిపాలెం పాత పల్లెలో కరెంటు తీగలపై భారీ వేపచెట్టు విరిగిపడింది. దగ్గరలో ఉన్న నాలుగు సిమెంట్ రోడ్ల కూడలి చర్చి వద్ద ఉన్న కరెంటు స్తంభం విరిగి కరెంటు కేబుల్ వైర్ల పట్టు మీద వరిగి ఆగింది. స్థానికుల ద్వారా విద్యుత్ సిబ్బంది సమాచారం అందుకుని తొలగింపు పనులు చేపట్టారు. గుంటూరు నుంచి వచ్చే ప్రధాన కరెంట్ లైన్ దెబ్బతినడంతో మరమ్మతు చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణపై మాత్రం స్పష్టత ఇవ్వలేమని చెప్పారు. చర్చివద్ద విరిగిన కరెండు స్తంభం నేలకూలకుండా స్థానికులు పొడవాటి బాదులతో కట్టారు.

సంఘం జాగర్లమూడి లో విరిగిపడిన విద్యుత్ స్తంభం, చినరావూరు ఐటిఐ కళాశాల వద్ద తెగిపడిన విద్యుత్ తీగలు

అన్న క్యాంటీన్ల పునఃప్రారంభానికి చర్యలు : జెసి

(మొదటి పేజీ తరువాయి)

కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్, పురపాలక సంఘాల ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన అన్న క్యాంటీన్ల పునర్ వ్యవస్థీకరణ కోసం చర్యలు తీసుకోవడంతోపాటు మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. అన్న క్యాంటీన్ల తాజా పరిస్థితికి అందుకు అనుగుణంగా చేపట్టాల్సిన పనులపై నివేదిక రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖకు అందజేయాల్సి ఉందని చెప్పారు. దీనిపై మున్సిపల్ కమిషనర్లు వివరాలు చెప్పడంతోపాటు వాటి పునర్‌వ్యవస్థీకరణ కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

65 వేల కౌలుగుర్తింపు కార్డుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా నిర్దేశించినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా సిసిఆర్‌సి కార్డుల జారీపై ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, వ్యవసాయాధికారులతో కలెక్టరేట్ నుండి జెసి శ్యామ్‌ప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి వర్చువల్‌గా మంగళవారం సమీక్షించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి రోజువారి గ్రామ సభల షెడ్యూలు రైతు భరోసా కేంద్రం వారిగా నిర్దేశించుకోవాలని చెప్పారు. భూ యజమానులకు, కౌలుదారులకు చట్టంపట్ల అవగాహన కల్పించి అర్హులకు రోజుకు 10 మందికైనా కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు రోజువారి సిసిఆర్‌సిల మంజూరు పురోగతిని సమీక్షిస్తామని చెప్పారు.

22న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-నరసరావుపేట

ఈనెల 22న నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు శాఖపరమైన పూర్తిస్థాయి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

స్టూడెంట్స్ కిట్స్ సకాలంలో అందించాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్టూడెంట్స్ కిట్స్ విద్యార్థులకు సకాలంలో అందించాలని సత్తెనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి వి.యేసుబాబు అన్నారు. స్థానిక ఎంఇఒ కార్యాలయాన్ని, స్టూడెంట్స్ కిట్స్ మండల పాయింట్‌ను, జెడ్‌పి పాఠశాలను ఆయన మంగళవారం పరిశీలించారు. కిట్స్ అన్నిటినీ వెంటనే పాఠశాలలకు పంపించాలని ఆదేశించారు. జెడ్‌పి పాఠశాలలోని ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో మొదటి నుంచి అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేసుకుంటూ విద్యా బోధన చేయాలన్నారు. 10వ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఇఒలు వై.ప్రసాదరావు, టి.సత్యనారాయణరావు హెచ్‌ఎం కె.వెంకటరమణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచికల్లులో ఘర్షణ - నలుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని మంచికల్లు ఎస్సీ కాలనీలో జరిగిన ఘర్షణకు సంబంధించి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఆంజనేయులు మంగళవారం తెలిపారు. నంద అరుణ్ కుమార్‌పై మేకల లక్ష్మీనారాయణ, మేకల సైదారావు శేషు, విజయ్ కుమార్ దాడి చేసి గాయపరిచారనే ఫిర్యాదులో కేసు నమోదు చేశామని చెప్పారు.

పుస్తకాలు పంపిణీ కార్యక్రమం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వెల్దుర్తి మండలం గుండ్లపాడులోని జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను మంగళవారం పంపిణీ చేశారు. టిడిపి నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, తోట వీరాంజనేయులు వీటిని అందించారు.

కెఎల్‌యులో ఎన్‌సిసి క్యాడెట్లకు పోటీలు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీలో జరుగుతున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఇ.బి.ఎస్.బి) రెండవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎన్ సిసి రాజస్థాన్, ఆంధ్రా, తెలంగాణా డైరెక్టరేట్ ల కు చెందిన క్యాడెట్‌లకు వివిద రకాల క్రీడలతో పాటు చర్చా వేధిక వంటి పలు రకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న క్యాడెట్ లు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. చర్చల పోటీ ఆలోచనలు, దక్కోణాల యొక్క ఉత్సాహభరితమైన మార్పిడిని చూసింది. రెండు డైరెక్టరేట్‌లకు చెందిన క్యాడెట్‌లు ఒకచోట చేరి, చక్కగా పరిశోధించిన వాదనలను ప్రదర్శించారు మరియు వారి వక్తృత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు. త్రో బాల్, వాలీబాల్ పోటీలలో, క్యాడెట్‌లు అత్యుత్తమ అథ్లెటిసిజం, సమన్వయాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్‌ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే కార్యక్రమం ద్వారా దేశంలోని ఆయా ప్రాంతాలకు చెందిన యువతను ఒక వేదిక మీద చేర్చి వారికి భిన్నత్వంలోని ఏకత్వమైన భారత సమైఖ్యతను చాటి చెప్పేందుకు దోహదపడుతుందన్నారు. ఏదేశమేగినా, ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపరా నీ జాతి నిండు గౌరవము అంటూ ఎన్ సిసి క్యాడెట్లను దేశ భక్తి, దేశ సమగ్రత పట్ల అవగాహన కల్పించారు. విభిన్న సంస్కృతులు, విభిన్న జాతుల సమ్మేళనమే భారత సమగ్రత అని ఆయన నొక్కి చెప్పారు. ప్రతీ భారతీయుడు తమ ఆచార వ్యవహారాలకు ముందు తాను ఒక ఒక భారతీయుడు అనే విషయాన్ని సగర్వంగా చాటి చెప్పుకోవాలని అన్నారు.

సుభాన్ ఖాన్‌కు సిపిఎం నివాళి

ప్రజాశక్తి - పెదకూరపాడు

భవిష్యత్ తరాలకు సిపిఎం సీనియర్ నాయకులు సుభాన్ ఖాన్ ఆదర్శమని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు అన్నారు. మండలంలోని పాటిబండ్లకు చెందిన సుభాన్‌ఖాన్ మృతిచెందగా భౌతికకాయాన్ని సిపిఎం నాయకులు మంగళవారం సందర్శించి ఎర్రజెండాను కప్పి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ సుభాన్‌ఖాన్ చివరి వరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారని అన్నారు. వైద్యంలో కూడా పాటిబండ్ల, పెదకూరపాడు పరిసర ప్రాంతాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. పేదలకు ఉచితంగా, తక్కువ ఖర్చుతో వైద్యం అందించారన్నారు. నివాళు లర్పించిన వారిలో సిపిఎం నాయకులు సూరిబాబు, డిఎస్ రావు, ఫిరోజ్ తదితరులున్నారు.

ఉపాధి హామీ పనులపై విచారణ

ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని బొమ్మరాజుపల్లిలో ఉపాధి హామీ పనుల జాబ్ కార్డులు, మస్టర్ల నమోదులో అవకతవకలు జరిగినట్లు గ్రామస్తుల లోకాయుక్తలో ఫిర్యాదు చేయడంతో మంగళవారం నరసరావుపేట ఏపీడీ సుధాకర్ విచారణ చేపట్టారు. గ్రామంలో లేని వారికి జాబ్ కార్డులు మంజూరు చేసి వారి పేరుతో మస్టర్లు నమోదు చేయడం, పనికి హజరవ్వని వారికి మస్టర్లు నమోదు చేసి వారి ఖాతాల్లో నగదు జమ చేశారని లోకయుక్త ఫిర్యాదు నేపథ్యంలో ఏపీడీ సుధాకర్, వినుకొండ ఏపీడీ బూసిరెడ్డితో కలిసి ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలను విచారణ చేశారు. పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టకుండానే నిధులు డ్రా చేశారనే ఫిర్యాదుపై విచారణ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏవి రంగనాయకులు, ఏపీఓ లక్ష్మణ్ పాల్గొన్నారు.

కర్లకుంటలో టిడిపి విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట ఎమ్మెల్యేగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు గెలిచిన సందర్భంగా రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామ టిడిపి శ్రేణులు గ్రామంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు సీనియర్ నాయకులు వడ్లమూడి కిషోర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రదర్శన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించిన తీరు, చూపిన ప్రేమాఆప్యాయతలు మరువలేన్నారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ లింగా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.321/2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch, Rep by its LegalManager/G.P.A.Holder ...Disputant.
VERSUS
Degala Koteswar Rao and others
03.Kumbha Suresh S/o Venkateswarlu, Hindu, aged 44 years, R/o D.No.133/6/1375, Sarasvathi Colony, 6th line, Amaravathi Road, Gorantla, Guntur ...Opponents.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 1,97,633/- against you are hereby Summoned /Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS,
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.222/2021

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Sattenapalli Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
VERSUS
Vepuri Veladri, and others
2.Jallela Naga Raju, S/o Ravi, Hindu, aged 35 years, Employee, W/as Mechanic, Fitter, SC Railway, Guntur and R/o D.No.4-12-48, Sivaji Street, Sattenapalli, Guntur(DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 1,41,055 /- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS,
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.234/2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch, Rep by its legal Manager/G.P.A.Holder ...Disputant.
VERSUS
1.Shaik Gousiya, W/o Mastan Vali, Muslim, aged 30 years, House wife and R/o D.No.1-33B, Merikapudi(PO), Narasaraopet, Guntur(DT).
2.Shaik Mastan Vali, S/o Khasim, Muslim, aged 39 years, Employee, W/as Pointsman, SC Railway, Piduguralla and R/o D.No. 1-33B, Merikapudi(PO), Narasaraopet, Guntur(DT). ...Opponents.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.2,44,033/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the the the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.320/2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
Vs
Shaik Mastanbi and others ...opponents
1.Shaik Mastanbi, W/o Allabaksh, Muslim aged 56 years, R/o D.No.1-22-1, darga street, Chandavaram, Nadendla(Md), Guntur.
4.Nagabhyru Purna Chandra rao, S/o Subbarao, Hindu aged 39 years, Busness R/o D.NO 5-3-273, flot no.84.jeera, Near Hanumaiah Temple, Secunderabad, Hyd-500003 ...Opponents.

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.355590/- you are hereby Summoned to appear to this court in person or pleader on the the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.182/2023

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch, Rep by its LegalManager/G.P.A.Holder ...Disputant.
VERSUS
Atluri Gopi and others
1.Atluri Gopi S/o.Srinivasarao, Hindhu, aged 30 years, R/o D.No.11-25,Pedda reddypalem,Narasaraopet,Palnadu.
3.Shaik Abdul Basha S/o Mahamood Hanef, Muslim, aged 38years, R/o D.No.31-105, Rail Pet,Vinukonda.
4.Atluri Srinivasarao S/o Venkateswarlu, Hindhu aged 52years, R/o D.No.11-25, Pedda reddypalem, Narasaraopet, Palnadu. ...Opponents.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.1,10,442/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS,
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.26/2020

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Vinukonda Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
Vs
1.Chapala.Lakshamamma, W/o Srinivasarao Hindu, aged 47 years, Business and R/o D.No.29-2399/3, Seethaiah Nagar, Vinukonda(PO,MD), Guntur(DT).
3.Obulapuram.Venkatakotaiah, S/o Koteswararao, Hindu, aged about 53 years Employee W/s And R/o D.no 1-0, Ramudupalem, Putchanuthala, Nuzendla(MD), Guntur(DT).
4.Vunnam.Lingarao, S/o Venkataswami, Hindu, aged about 33 years, Business And R/o D.no 1-172, Mupparajuvaripalem, Nuzendla(MD), Putchanuyhala, Guntur(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.2,27,246/- you are hereby Summoned to appear to this court in person or pleader on 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.22/2020

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Vinukonda Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
Vs
Gottimukalla Venkateswarlu and others
3.Maruvathi Ramanjaneyulu S/o Peda Venkateswarlu, Hindu, aged 34 years, Businesman, And R/o D.no C6-81c, Mathukumali(po), savalyapuram(md), Guntur(dt)
4.Bellamkonda Prasad S/o Narayana, Hindu, aged 39 years, Businesman, And R/o D.no 23-867, Sanjiv Gandhi Nagar, Vinukonda(town), Guntur(dt).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.1,83,143/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.35/2020

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Sattenapalli Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
VERSUS
2.Gopala Krishna.Podila, S/o Peda Ramakotaiah, Hindu, Aged 46 Years, Employee, W/As Record Assistant At Z.Ph.S School, Pedakurapadu, Sattenapalli(Md), Guntur(Dt).
And R/o D.No 11-3-19, Raghuram Nagar, Sattenapalli(Po,Md), Guntur(Dt).
4.Nagul Meera Sharif.Shaik, S/O Pedda Mahaboob Muslim, Aged 44 Years, Business And R/o D.No 22-4-8/3, Near Peerla Chavidi, 22 nd Ward, Sattenapalli(Po,Md), Guntur(Dt).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 96,958/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS,
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.242/2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Sattenapalli Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
VERSUS
1. Bejawada Suresh, S/o Brahmam, Hindu, aged 37 years, Business and R/o D.No.2-16-12/5, Kota Centre, Narasaraopet, Guntur(DT).
2.Kothuri Suresh Babu, S/o Venkateswarlu, Hindu, aged 53 years, Business and R/o D.No.19-2-13/4, Pulupula vari street, Kothabazar, Narasaraopet, Guntur(DT).
3.Shaik Abdul Basha, S/o Mahammad Haneef, Muslim, aged 36 years, Business and R/o D.No.31-105, Railpet, 10 th ward, last lane, Vinukonda, Guntur(DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.79,032/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS,
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.203/2021

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
Vs
1.Bhuvanari Naresh, S/o Ramanjaneyulu, Hindu, aged 37 years, Business and R/o D.No.6-104, Bandla Bazar, Piduguralla, Guntur.
3.Kotaru Lakshmi Narayana, S/o Lakshmaiah, Hindu, aged 37 years, Business and R/o D.No.2-112, Janapadu, Piduguralla, Guntur(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.1,40,016/- you are hereby Summoned to appear to this court in person or pleader on 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No:318/2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
Vs
Sadineni Veeranjaneyulu Chowdary and others
1.Sadineni Veeranjaneyulu Chowdary S/o. Anjaiah, aged 39years, R/o D.NO.1-17, Chittipothulavaripalem, Thurumalla, Palnadu(Dt).
2.Natahani Venu Gopal rao S/o Hanumantha rao, Hindu aged 41 years, R/o 12-5-1, Near St.anns school, Prakash nagar, Narasaraopet, Palnadu(Dt).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.2,27,805/- you are hereby Summoned to appear to this court in person or pleader on 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.20/2023

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch, Rep by its LegalManager/G.P.A.Holder ...Disputant.
VERSUS
Konjeti Aruna and others
2.Anangi suresh Babu S/o Srinivasa, Hindu, aged 29 years, Business R/o D.No.8-7-30, Mohinuddin street, Vijayawada.
3.Challa Viiswanadh S/o Srinivasarao, Hindu, aged 36 years, R/oD.No.7-4-137/1, Chinna Hamdi, Narasaraopet.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 90,577/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS,
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALANADU DISTRICT
DISPUTE No.319/2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
Vs
Shaik Mastanbi and others .....opponents
1.Shaik Mastanbi, W/o Allabaksh, Muslim, aged 56 years, R/o D.No.1-22-1, darga street, Chandavaram, Nadendla(Md), Guntur.
2.Obuladinne V Kalyan, S/o Sitha Ramaiah, Hindu, aged 32 years, Employee, W/as Points Man, SC Railway, Narasaraopet and R/o D.No.11-12-1, Ramireddy pet, Narasaraopet, Guntur(DT)

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.1,45,697/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support o f your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.134/2019

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
VERSUS
Cheedla Narasimha Rao and others
3.Vandanapu Sambasiva Rao, S/o Gurumurthi, Hindu, aged 47 years, Bussines, and R/o D.No.1-1, Kesanapalli, Dachepalli(MD), GunturDT).
4.Shaik Karimulla, Muslim, aged 31 years, Bussines, R/o D.No.12-17/2, Noor Maseed Front, Piduguralla(MD), Guntur(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.92,986/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.136/2021

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Sattenapalli Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
VERSUS
2.Gopala Krishna.Podila, S/O Peda Ramakotaiah, Hindu, Aged 46 Years, Employee, W/As Record Assistant At Z.Ph.S School, Pedakurapadu, Sattenapalli(Md), Guntur(Dt).
And R/o D.No 11-3-19, Raghuram Nagar, Sattenapalli(Po,Md), Guntur(Dt).
4.Nagul Meera Sharif.Shaik, S/o Pedda Mahaboob Muslim, Aged 44 Years, Business And R/o D.No 22-4-8/3, Near Peerla Chavidi, 22 nd Ward, Satte napalli(Po,Md), Guntur(Dt).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 1,09,345- /- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS,
Narasaraopet.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుల్లారావు

అధికారులతో ఎమ్మెల్యే పుల్లారావు సమావేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పౌరసేవలు, అభివృద్ధిలో ప్రజాపాలన ముద్ర కనిపించాలని అధికారులకు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు సూచించారు. ఈ మేరకు మున్సిపల్, పౌరసరఫరాల అధికారులతో పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మంగళవారం సమావేశమయ్యారు. వర్షాకాలం నేపథ్యంలో తాగునీరు, పారిశుధ్యంపై అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని, కలుషిత నీరు, అపరిశుభ్ర పరిసరాల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలపై నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి సూచనలుంటే చెప్పాలని కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన అంగన్వాడీ, ఆశాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి సమస్యలను విన్నవించగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

తహశీల్దార్ కార్యాలయంలో జెసి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని తహశీల్ధార్ కార్యాలయాన్ని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులు గురించి వివరాలడిగారు. కౌలురైతు గుర్తింపు కార్డులు ఇప్పటి వరకు ఎంతమందికి మంజూరు చేశారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? అని అడిగారు. పబ్లిక్ గ్రీవెన్స్ డే రిడ్రసెల్ సిస్టం గురించి వివరాలు సేకరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ సేవా సర్వీసెస్, ల్యాండ్ మ్యూటిషన్ ట్రాన్సాక్షన్ తదితర అంశాలపై వాకబు చేశారు. జెసి వెంట గురజాల ఆర్‌డిఒ రమణకాంత్‌రెడ్డి, తహశీల్ధార్ ఎం.శ్యామ్‌సుందర్‌రాజా ఉన్నారు.

దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : పట్టణంలోని పలు దేవాలయాలను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం సందర్శించారు. పిలుట్ల రోడ్డులోని భోళా లింగేశ్వరస్వామి దేవాలయం, మార్కెట్ యార్డు వద్దగల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, అయప్ప నగర్ వద్దగల అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీల నిర్వాహకలు ఎమ్మెల్యేను సత్కరించారు.

సెల్లుందా.. చిల్లిగవ్వలేకున్నా పర్వాలా!

- పెద్దపెద్ద మాల్స్ నుండి చిన్నచిన్న బళ్ల దాక
- అన్ని వ్యాపారాలు, గ్రామాలకూ విస్తరించిన డిజిటల్ లావాదేవీలు
- టీ తాగినా, కాయ కొన్నా ఆన్‌లైన్‌లో పేమెంట్
- మోసపోకుండా స్పీకర్‌లతో జాగ్రత్తలు
- అదనపు ఛార్జీల భారాన్ని తప్పించుకోవడానికి ఇదే మార్గం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఒకప్పుడు ఏదైనా అవసరాల కోసం ఇంటి నుండి బయటకు రావాలంటే జేబులో డబ్బులేసుకొని రావాల్సి వచ్చేంది. ప్రస్తుతం జేబులో చిల్లిగవ్వ లేకపోయినా బ్యాంకు ఖాతాలో నగదు, చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు అవసరాలు తీర్చు కోవడంతో పాటు కావాల్సిన వస్తువులు కొనుక్కోవచ్చు. నచ్చినవి తినొచ్చు. అంతగా సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. పెద్ద పెద్ద హోటల్స్ షాపింగ్ మాల్స్, వ్యాపార సంస్థలకే పరిమితమైన డిజిటల్ లావాదేవీలు ఇప్పుడు వీధి వ్యాపారాల్లోకీ వచ్చేసింది. చిరు వ్యాపారులు సైతం నగదు రహిత లావాదేవీలకు అలవాటు పడ్డారు. ఎక్కడ చూసినా డిజిటల్ లావాదేవీలు కనిపిస్తున్నాయి. కొబ్బరి బొండాలు, పానీపూరి, కూరగాయలు, పండ్ల వ్యాపారులు ఇలా అన్నీ డిజిటల్ లావాదేవీలు కొనసాగుతున్నాయి. పట్టణాల నుంచి మారుమూల పల్లెల వరకు డిజిటల్ పేమెంట్స్ అం దుబాటులోకి వచ్చాయి. కొన్ని సందర్భాల్లో డిజిటల్ లావాదేవీలు లేనివారు కొంత వ్యాపారాన్నీ నష్టపోవాల్సిన పరిస్థితులు వచ్చాయి.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా...

2016లో పెద్దనోట్ల రద్దుతో డిజిటల్ లావాదేవీల వాడకం పెరిగింది. తొలుత పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, పెద్ద వ్యాపార సంస్థల్లో మాత్రమే ఎటిఎం కార్డు ద్వారా డిజిటల్ లావాదేవీలు జరిగేవి. పట్టణాల్లో ప్రాచుర్యం పొందిన గ్రామాల్లో డిజిటల్ లావాదేవీలు గురించి తెలియక భయపడేవాళ్లు. క్రమంగా ఆ భయాలు పోయాయి. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం, ఆయా బ్యాంకుల యాప్ నుండి సైతం ప్రాచుర్యం పొందడంతో చాలా మంది నగదు రహిత లావాదేవీలకు అలవాటుపడ్డారు. ప్రస్తుతం అది ఏ

పండ్ల విక్రేత వద్ద ఉన్న డిజిటల్ చెల్లింపులకు సంబంధించి స్కానర్, పక్కన స్పీకర్

స్థాయికి చేరిదంటే టీ తాగినా ఆన్‌లైన్ ద్వారానే చెల్లిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా రూ.100 కాగితం ఇస్తే చిల్లర లేదు... డిజిటల్ విధానంలో చెల్లించండి.. అని వ్యాపారులు అడుగుతున్నారు.

చిరు వ్యాపారులు సైతం...

టీ దుకాణాలు, రోడ్ల వెంట టిఫిన్ బండ్లు, చిన్న హోటళ్లు, తోపుడు బండ్లు, సైకిళ్లపై రోడ్ల పక్కన, ఇంటింటికీ తిరుగుతూ ఫాస్ట్‌ఫుడ్, ఇతర వస్తువులు అమ్మేవారు, కూరగాయలు, పండ్ల విక్రేతలు, డిజిటల్ చెల్లింపులు ప్రయోజనకరంగా మారాయి. చిల్లర సమస్యతో గతంలో బేరాలు పోయేవని. ప్రస్తుతం అలాంటి సమస్య లేదని చిరు వ్యాపారులు చెబుతున్నారు. పేమెంట్ యాప్‌లకు సంబంధించిన క్యూఆర్ కోడ్‌లను ఆయా సంస్థల ఏజెంట్లు క్షణాల్లో అందజేస్తున్నారు. ఏ దుకాణం వద్ద చూసినా పేమెంట్ క్యూఆర్ కోడ్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి.

స్పీకర్ బాక్సులతో మోసాలకు చెక్..

డిజిటల్ లావాదేవీలతో ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో ఆదమరిస్తే మోసాలకు అంతే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీటిపై అవగాహన లేని వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతుంటారు. సరుకులు కొనుగోలు చేసిన తర్వాత వేరే ఖాతాకు నగదు బదిలీ చేస్తారు. సెల్ ఫోన్‌లో లావాదేవీ విజయవంతం అయినట్లు వచ్చిన సందేశాన్ని దుకాణదారుడికి చూపించి మోసాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు స్పీకర్ బాక్సులు అందుబాటులోకి వచ్చాయి. ఫలితంగా డిజిటల్ మోసాలకు చెక్ పడుతోంది.

బ్యాంకు ఛార్జీల నుండి ఉపశమనం కోసం..

బ్యాంకుల్లో కూడా డిజిటల్ బ్యాంకింగు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగదు లావాదేవీలు ఆన్లైన్ చెల్లింపులే అధికమయ్యాయి. ఒక వ్యక్తి తన బ్యాంక్ ఖాతా నుండి అదుపు లేకుండా డిజిటల్ లావాదేవీలు జరపవచ్చు. అదే నేరుగా బ్యాంకుల నుండి నెలకు రూ.20 లక్షలకు మాత్రమే పరిమితి ఉంటుంది. అంతకు మించితే ప్రతి రూ.లక్షకు రూ.2 వేలు చొప్పున అదనపు ఛార్జీలు విధిస్తున్నారు. అయితే ఈ విషయం తెలియని చాలా మంది నష్టపోతున్నారు. రొంపిచర్ల మండలంలోని ఓ పాల కేంద్రం నిర్వాహకులు తమ లావాదేవీలకు సంబంధించి రూ.57 లక్షలను బ్యాంకు నుండే డ్రా చేశారు. దీంతో పరిమితికి మించి రూ.37 లక్షలు డ్రా చేశారంటూ సదరు బ్యాంకువారు రూ.74 వేలను పాల కేంద్రం నిర్వాహకుల ఖాతా నుండి ఛార్జీల కింద కట్ చేసుకున్నారు. ఇలాంటి అనుభవాలు ఇతర వ్యాపారులూ ఎదుర్కొన్నారు. అందుకనే చాలా మంది కిరాణా, ఫ్యాన్సీ, మందులు, పెట్రోల్, బంకులు, హోటళ్లు, ఇతర నిత్యావసర వస్తువుల దుకాణాలతో పాటు మొబైల్, డీటీహెచ్ రీఛార్జిదారులు, కరెంటు బిల్లులు, గ్యాస్ బిల్ తదితర లావాదేవీలన్నీ మొబైల్ పేమెంట్ యాప్‌ల ద్వారానే సాగిస్తున్నారు. పేమెంట్ యాప్‌లు వినియోగిస్తున్న వారిలో యువత ముందు వరుసలో ఉంటున్నారని ఆయా సంస్థల ప్రతినిధులు చెబుతున్నారు. దీంతో నగదు రహిత లావాదేవీలు చాలా వరకు తగ్గిపోయాయి. వినియోగదారులు డిజిటల్ లావాదేవీలు చేస్తూ ఇంటి వద్ద నుంచి అన్ని రకాల సేవలు పొందుతున్నారు. ఫలితంగా బ్యాంకులకు వెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని, ఇదే సమయంలో చెల్లింపులలో జాగ్రత్తగా వ్యవహరించాలని పిన్ కోడ్, ఓటిపి ఎవరికి తెలియకుండా గోప్యంగా ఉంచుకోవాలని బ్యాంక్ సిబ్బంది చెబుతున్నారు.

సమస్యల పరిష్కారానికి నెలలో ఒకరోజు

- డంపింగ్ యార్డు సమస్యను 10 రోజుల్లో పరిష్కరించాలి
- రెండుపూటలా తాగునీటి సరఫరాకు చొరవ
- అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష, చెరువు వద్ద పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఓట్లేసి గెలిపించిన ప్రజలకు తానెప్పుడూ అండగా అందుబాటులో ఉంటానని, తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మున్సిపల్ కమిషనర్, ఆర్‌డిఒ, తహశీల్దార్, మైనింగ్ అధికారులతో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే మంగళవారం సమీక్షించారు. పట్టణంలోని డంపింగ్ యార్డుపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని 10 రోజుల్లో పరిష్కరించాలని కమిషనర్‌కు సూచించారు. ఇందుకోసం ప్రైవేటు ల్యాండ్ లీజుకు తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. తాగునీరు ఒక్క పూట మాత్రమే ఇస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రెండు పూటలా తాగునీరిచ్చేలా చొరవ చూపాలని చెప్పారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు లేవని, అన్ని ప్రాంతాల్లోనూ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లను వీలైనంత త్వరగా మరమ్మతులు చేయాలన్నారు. మట్టి మాఫి యాకు అడ్డుకట్ట వేసేందుకు మైనింగ్ అధికారులు చొరవ చూపాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా చేయాలన్న తన ఆకాంక్ష నెరవేరే విధంగా అధికారులు నీతి, నిజాయితీగా వ్యవహరించాలని కోరారు. నెలలో ఒకరోజు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిద్దామని, ప్రతి అధికారి కూడా సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. గత ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని, మున్సిపల్ నిధులను దోచుకోవడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై పెట్టలేదన్నారు. ఇదిలా ఉండగా తాగు నీటి వృథాను అరికట్టి పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని, ఇదే క్రమంలో ప్రజలు కూడా నీరు వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. నరసరావుపేట పట్టణం శాంతినగర్ వద్ద ఉన్న తాగునీటి చెరువును అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. చెరువు వద్ద నుండి కిలోమీటర్ల మేర ఖర్చేమీ లేకుండా పట్టణంలోకి నీరు సరఫరా అయ్యే వ్యవస్థ ఏ రాష్ట్రంలో లేదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం, దోపిడీ కారణంగా ప్రజలు నీటి కోసం అవస్థలు పడాల్సి వచ్చిందన్నారు. పట్టణంలో పలుచోట్ల వీధి కుళాయిల ట్యాప్‌లు పని చేయకపోవడంతో నీరు వృథాగా పోతుందని, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, డిఇ శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కె.విజయ్ కుమార్, ఎన్.సుబ్బరాయ గుప్తా, వి.సింహాద్రి యాదవ్, చిన్నపరెడ్డి, కె.కిరణ్, కె.బాబు, జి.శేఖర్ పాల్గొన్నారు.

మోటూరు ఆశయాలను కొనసాగించాలి

గుంటూరులో మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి-గుంటూరు :మోటూరు హనుమంతరావు ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. మంగళవారం బ్రాడీపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ మోటూరు హనుమంతరావు ఉమ్మడి గుంటూరు జిల్లా భట్టిప్రోలు మండలం, వెల్ల టూరులో జన్మించి జాతీయోద్యమానికి ఆకర్షితుడై 1937లోనే కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరి ఉద్యమ అభివద్ధికి ఎనలేని కషి చేశారన్నారు. పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా దీర్ఘకాలం పనిచేశారన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన అతివాద, మితవాద, విచ్ఛిన్నకర ధోరణులను అధికమించి సిపియం నిర్మాణానికి కషి చేశారన్నారు. జనశక్తి, విశాలాంధ్ర, ప్రజాశక్తి పత్రికలకు సంపాదకుడిగా పనిచేసి పత్రికల అభివద్ధికి, ప్రజాచైతన్యానికి ఎనలేని కషి చేశారని కొనియాడారు. శాసన సభ్యుడిగా శాసన మండలి సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్రంలోని అనేక సమస్యలపై చట్ట సభల్లో తన వాణిని వినిపించేవారన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యస్.చెంగయ్య మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ అభివద్ధికి కషి చేయడమే కాక, నాయకత్వానికి నిరంతరం సలహాలిచ్చే వారన్నారు. ఆయన స్ఫూర్తితో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.నళినీకాంత్, ఈమని అప్పారావు, జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, ముత్యాలరావు, కిరణ్, సాంబశివరావు, కష్ణకాంత్, ఖాశింషహీద్, మూర్తి పాల్గొన్నారు.

తాడేపల్లిలో మోటూరు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి : అటు రాజకీయ రంగంలోనూ, ఇటు పత్రికా రంగం లోనూ రాణించిన సవ్యశాచి మోటూరు హనుమం తరావు అని సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. మోటూరు హనుమంతరావు వర్ధంతి సభను తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో నిర్వహించారు. ముందుగా మోటూరు చిత్రపటానికి బూరుగ వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యులుగా, పొలిట్‌బ్యూరో సభ్యులుగా పార్టీకి ఆయన సేవలందించారని కొని యాడారు. ఆయన ఆశ యాలను ముందుకు తీసుకెళ్లడమే మోటూరుకు అర్పించే నివాళి అని చెప్పారు. కార్యక్రమ ంలో సోలా ముత్యాలరావు, డివి భాస్కరరెడ్డి, వై.బర్నబస్, ఎస్‌కె బాష, కె.మేరి, వై.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

21న పెమ్మసాని రాక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలి సారిగా ఈనెల 21న పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు రానున్నారు. ఏడు నియోజకవర్గాల కార్యకర్తలు, నాయకులు, అభి మానులతో ఆయన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో సాయంత్రం 6 గంటలకు ఆత్మీయ సమావేశం జరుగుతుందని పెమ్మసాని కార్యాలయం తెలిపింది. అదేరోజు మంగళగిరి నుంచి గుంటూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. కన్వెన్షన్ హాల్ లో ఈ ఆత్మీయ సమావేశం జరగనుంది. గుంటూరు ఆటోనగర్, ఆర్టీసీ బస్టాండ్, జిన్నాటవర్ సెంటర్, ఏసీ కళాశాల, హిందూ కళాశాల, శంకర్ విలాస్ ఫ్లైఓవర్, అమరావతి రోడ్డులోని చిల్లీస్ రెస్టారెంట్ మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్ లో గల శ్రీ కన్వెన్షన్ వరకు జరుగనుంది.

పవన్‌కల్యాణ్‌ను కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్‌ని మంగళగిరి జనసేన పార్టీ ఆఫీసు లో జిల్లా ఎస్‌పి తుషార్ దూడి మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆయన ఉప ముఖ్య మంత్రిగా వెలగపూడి సచివాలయంలో బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో పవన్ కల్యాణ్ మంగళవారం హైదరాబాద్ నుంచి మంగళగిరి చేరుకున్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమీషనర్ వి నిర్మల్ కుమార్ మంగళవారం మంగళగిరి పట్టణంలోని మంగళగిరి నందలి కొత్తపేట, గండాలయపేట, షరాఫ్ బజార్, ద్వారకా నగర్, ఇందిరా నగర్ సచివలయములను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. అన్ని సచివాలయముల సెక్రటరీలు తప్పని సరిగా సమయపాలన పాటించాలని చెప్పారు. నిర్ణీత సమయానికి విధులకు హాజరు కావాలని, ప్రజలకు

అందుబాటులో ఉండాలని సూచించారు. పారిశుధ్య పనులను ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేయాలనీ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యము ఏర్పడకుండా రోడ్లను, వీధులను మరియు డ్రెయిన్ లను పరిశుభ్రముగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై ఎటువంటి ఆక్రమణలు జరుగకుండా ప్లానింగ్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని, రోడ్లపై అనధికారముగా ఎటువంటి తాత్కాలిక నిర్మాణములు, ఇసుక, కంకర, ఇటుక, డెబ్రిస్ లను రోడ్డు పై వేయకుండా, రోడ్లపై అక్రమముగా తోపుడు బండ్లు, బడ్డీ కొట్లు వంటి వాటిని ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకొనవలెనని తెలియజేసారు. అన్ని సచివాలయములను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మొదలగు ఉన్నతాధికారులు, కమిషనర్ ఏ సమయము లోనైనను సచి వాలయములను ఆకస్మికముగా తనిఖీ చేసి రికార్డులను, రిజిష్టర్లను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కావున అందరు అందుబాటులో ఉండి సచివాలయముకు సంబం ధించిన అన్ని రికార్డులను తగు రీతిలో సిద్ధంగా ఉంచుకొనవలెనని, ఎవరైనా సెక్రటరీ తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన యెడల వారిపై తగు క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

భూ హక్కు చట్టంతో పేదలకు నష్టం

ఎమ్మెల్యే గల్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భూ హక్కు చట్టం రద్దుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం చేసినందుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఆడ్వకెట్లు, స్టాంప్ రైటర్లు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ కతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం గుంటూరు రిజిస్ట్రార్ కార్యా లయంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసినందుకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో థాంక్యూ సియం సార్ పేరుతో కతజ్ఞతా కార్యక్రమం నిర్వహించారు. మాజీ సిఎం జగన్ తెచ్చిన ఈ చట్టం వల్ల పేదలకు ఎంతో నష్టం గళ్ళా మాధవి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకుచంద్రబాబు చట్టం రద్దుకు సంతకం చేశారని కొనియాడారు. గుంటూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చుక్కపల్లి రమెష్, కుర్రి సుబ్బారెడ్డి,కళ్ళం రాజశేఖర్ రెడ్డి, రాళ్లబండి రామరాజు, రాజీవ్ ఆనంద్,కట్టా కాళిదాస్, ఓర్సుగ శ్రీను, బోడాల అశోక్ కుమార్, సింహాద్రి కనకాచారి పాల్గొన్నారు.

నెలకుదిటి నాగేశ్వరరావు జీవితం ఆదర్శనీయం

79వ వర్థంతి సభలో సిపిఎం నాయకులు ఎం.రవి తదితరుల నివాళి

ప్రజాశక్తి - తుళ్లూరు

నివాళులర్పించి మాట్లాడుతున్న ఎం రవి

తొలితరం కమ్యూనిస్టు నేత నెలకుదిటి నాగేశ్వరరావు జీవితం ఆదర్శనీయమని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి అన్నారు. నాగేశ్వరరావు 79వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామం రాజధాని అమరావతి పరిధి లోని దొండ పాడులో సోమవారం రాత్రి నిర్వహించారు. సభలో రవి మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో తొలి తరానికి చెందిన రైతు నాయకులు, ఎనలేని గౌరవం, గుర్తింపు, విస్తృత ప్రజాదరణ పొందిన ఆదర్శ నాయకుడు నెలకుదిటి నాగేశ్వరరావని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమం, రైతాంగ ఉద్యమ నిర్మాణానికి అహర్నిశలు కృషి చేస్తూ చిన్న వయసులోనే అసువులు బాసిన అమరజీవి, ఆదర్శ ప్రజా సేవకుడు నాగేశ్వరరావని తెలిపారు. జాతీయ ఉద్యమంతో ఉత్తేజితులై దేశభక్తితో ఉద్యమంలోకి వచ్చిన నాగేశ్వరరావు నిద్రాహారాలను పట్టించుకోకుండా ఊరూరు తిరిగి యువజనులు, రైతులను సంఘటితం చేశారని, ప్రజల మధ్య ఉంటూ వారికి తలలో నాలుక లాగా వ్యవహరించారని తెలిపారు. తుది శ్వాస వరకు గుంటూరు తాలూకాలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. తన కుటుంబాన్ని ఉద్యమానికి అంకితం చేశారని, కమ్యూనిస్టు ఉద్యమం కష్టాల్లో ఉన్నప్పుడు తనకు వచ్చిన నాలుగెకరాల భూమిని తెగ నమ్మి పార్టీని ఆదుకొని అసమాన త్యాగానికి మారుపేరుగా నాగేశ్వరావు నిలిచారని అన్నారు. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్న రోజుల్లో కమ్యూనిస్టు కార్యకర్తలకు, అండర్ గ్రౌండ్ కామ్రేడ్స్ కు ఆశ్రయ మిచ్చినందుకు నాగేశ్వరరావు ఆరు నెలలు కఠినశిక్ష అనుభవించాడని, దొండపాడులో చెరువు మరమ్మతులు చేయించారని, గ్రంథాలయ నిర్మాణం చేశారని, పేదలకు బియ్యం దొరకని రోజుల్లో తాలూకా ప్రజా ఆహారకమిటీ కార్యదర్శిగా ఉండి, దొంగ మార్కెట్‌ను అరికట్టి బియ్యం పేదలకు పంపిణీ చేయించారని, టుబాకో మార్కెట్ కమిటీ సభ్యుడిగా ఎన్నికై పొగాకు రైతులకు అండగా నిలిచారని అన్నారు. నాగేశ్వరరావు లాంటి దేశభక్తుల జీవితాలు నేటి తరం యువతకు ఆదర్శం కావాలని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొని నిలబడిన నాగేశ్వరరావు లాంటి మహనీయుల ఆశయాలను మున్ముందుకు తీసుకువెళతామని రవి అన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో రాజధాని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధానిలో అభివృద్ధి పనులను శరవేగంగా అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రవి కోరారు. సభలో రైతు నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు నెలకుదుటి వెంకటేశ్వరరావు, మైనేని గిరిజ, సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు పేరం బాబురావు,కుంభా ఆంజనేయులు, జె నవీన్ ప్రకాష్, నెలకుదిటి నాగేశ్వరరావు మనవడు జమ్ముల శ్రీనివాసరావు, గూడూరు బుల్లిబాబు, బొగ్గారపు వెంకటేశ్వరరావు, నెలకుదిటి శ్రీనివాసరావు, గూడూరు నాగమల్లేశ్వరరావు,పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత నాగేశ్వరరావు స్తూపం, సమాధుల వద్ద చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రెండు చోట్ల సిపిఎం పతాకాలను ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద నాగేశ్వరరావు విగ్రహానికి రవి,నెలకుదిటి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.


నెలకుదిటి నాగేశ్వరరావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న రవి, మాజీ ఎంపిటిసి నెలకుదిటి వెంకటేశ్వరరావు

క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నసీర్

హోప్‌విన్ హాస్పిటల్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 12వ వార్డు, భారఇమామ్ పంజా మసీదు సెంటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హోప్‌విన్ హాస్పిటల్స్ వారి ఓపిడి క్లినిక్ నూతన బ్రాంచ్‌ను స్థానిక ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా, నూతనమైన వైద్య సేవలను అందిస్తూ హెూప్‌విన్ హాస్పిటల్స్ పేరుతో ఓపిడి క్లినిక్ ప్రారంభించటం, కేవలం రూ.10లకే అవుట్ పేషెంట్స్‌కి ట్రీట్‌మెంట్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టటం హర్షణీయం అన్నారు. ఈ ప్రాంత ప్రజలు హెూప్ విన్ హాస్పిటల్ వారి సేవలను వినియోగించు కోవాలన్నారు. ముఖ్యంగా పేద ప్రజలు, మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు అనే రకమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో క్లినిక్ ఏర్పాటు చేసినందుకు డాక్టర్ నసీరుద్దిన్, డాక్టర్ షమా సుల్తానాను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చిష్టీ, మీరావలి, వార్డు ప్రెసిడెంట్ రఫీ, అన్వర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పల్నాడు ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సేవల విస్తరణ : డాక్టర్ అమూల్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

న్యూరాలజి విభాగంలో పల్నాడు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి బుధవారం నరసరావుపేట పట్టణంలో అందుబాటులో ఉండనున్నట్లు గుంటూరు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కుమార్తె డాక్టర్ అమూల్య అన్నారు. గుంటూరు రోడ్డులో తన తండ్రి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తన పేరిట స్థాపించిన అమూల్య నర్సింగ్ హోం పక్కన గల కేరళ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో ప్రతి బుధవారం ఓపీ చూడనున్నట్లు ఆమె చెప్పారు. పక్షవాతం, ఫిట్స్, తలనొప్పి, తల తిరుగుట, మతిమరుపు, భుజాలు నొప్పి, కాళ్లు చేతులు తిమ్మురులు, వణుకుడు, సరిగ్గా నడవలేకపోవడం, సెరిబ్రల్ పాల్సి, మెదడులోని రసాయన మార్పులు, వెన్నుపూస, మెడ నొప్పి తదితర వ్యాధులను నిర్ధారించి చికిత్స అందించనున్నట్లు ఆమె చెప్పారు. మరిన్ని వివరాలకు తమ సిబ్బందిని 9177133582 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నిదానంపాటి అమ్మవారి హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - దుర్గి

మండల పరిధిలోని అడిగొప్పల శివారు నిదానంపాడు అగ్రహారంలోని శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ లను దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం లెక్కించారు. రూ.32,36,935 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి,అసిస్టెంట్ కమిషనర్ సైదమ్మబాయి తెలిపారు. 43 రోజుల పాటు సందర్శకులు కానుకలు, మొక్కుబడులు రూపంలో వీటిని సమర్పించుకున్నారు. కారంపూడి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి పప్పుల కృష్ణంరాజు పర్యవేక్షణలో లెక్కింపు చేపట్టగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, అడిగోప్పల బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

పదవులు, పోస్టుల కోసం పోటీ

ప్రజాశక్తి - చిలకలూరిపేట



టిడిపి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో నామినేటెడ్ పదవులపై టిడిపి నాయకుల ఆశలు పెరుగుతున్నాయి. వీటితోపాటు రేషన్ డీలర్‌షిప్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితర పోస్టుల కోసమూ గ్రామ, మండల స్థాయి నాయకులు తీవ్రంగా పోటీపడుతున్నారు. ఐదేళ్లుగా తాము ప్రభుత్వ కార్యాలయాల మెట్లు కూడా ఎక్కలేకపోయామని, వైసిపివారే అంతా అనుభవించారని, ప్రస్తుతం టిడిపి అధికారంలో ఉన్నందున ప్రభుత్వ పరంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధిచేకూర్చేందుకు వీలున్న పదవులు, పోస్టులు చిన్నవైనా, పెద్దవైనా సత్వరమే తమకు దక్కలాని గట్టిగా అంటున్నారు.

నియోజకవర్గ స్థాయిలో 150 నుంచి 170 వరకు, మండల స్థాయిలో 40-60 వరకు వివిధ రకాల పోస్టులు ఉన్నట్లు టిడిపి శ్రేణులు క్షేత్రస్థాయిల్లో లెక్కలేసుకుని తమకు ఏ పదవులు కావాలో నిర్ణయించుకుంటున్నారు. మరోవైపు ఒక రేషన్ షాపులోని కార్డులను విభజించి రెండు, మూడు షాపులుగా వేరుచేసి వాటిని ఎక్కువ మంది కార్యకర్తలకు కట్టబెట్టే ప్రయత్నాలూ సాగుతున్నాయి. డీలర్‌షిప్ కలిగి ఉన్న వైసిపికి చెందిన వారు రాజీనామాలు చేస్తున్నట్లు తెలిసింది. రేషన్ డీలర్‌షిప్‌నకు ఎక్కువ డిమాండ్ కనిపిస్తోంది. ఎక్కువ మంది నాయకులు వీటి కోసం పట్టుబడుతున్నారు. ఉపాధి హామీ పనులను చేయించే ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల కోసమూ ఇదే పోటీ నెలకొంది.

పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన వారికి పదవుల్లో ప్రాధాన్యమివ్వాలని ఆ పార్టీ నిర్ణయించిన క్రమంలో గ్రామాల వారీగా సమాచారాన్ని ఎమ్మెల్యే పుల్లారావు ఇప్పటికే సేకరించారని ఆ పార్టీలో చర్చ నడుస్తోంది. అయితే ఇప్పటికే ఆయా పోస్టుల్లో ఉన్నవారు ఇప్పుడు వైదొలగాల్సి వస్తే తమ జీవనోపాధి పోతుందని, తమ కుటుంబాలు ఇబ్బందుల్లో పడతాయని వారు ఆందోళనలో ఉన్నారు. అయితే పార్టీ కోసం కష్టాలు పడి, పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరిగి, కొన్ని సందర్భాల్లో తన్నులూ తిన్న తమకు ఇప్పుడైనా కావాల్సినవి దక్కకుంటే ఎలా? అని మరికొందరు కార్యకర్తలు అంటున్నారు. ఇదే విషయాన్ని పార్టీసైతం గుర్తించే అలాంటి వారికి ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించి ందని చెబుతున్నారు. మొత్తంగా అధికార పార్టీలో పదువులు, పోస్టులకు పోటీ తీవ్రంగానే నడుస్తోంది.

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No :766/2023.

IN

SA OP No :4/2018

భూషణం హనుమంతరావు ... పిటిషనర్

మరియు

అయినా బత్తిన కవిత వగైరాలు ... రెస్పాండెంట్స్

ప్రకటన

To

R4) శిఖా రేణుక D/o వెంకట్రావు
డోర్ నెంబర్8-3-234/30/12,
లక్ష్మీనరసింహ నగర్

R14) బూసి సుబ్బరత్తమ్మ W/o సుబ్బారావు,
గణపవరం గ్రామం, చిలకలూరిపేట మండలం,
పాత గుంటూరు జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో మీకు కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు ముట్టనందున మీ హాజరు నిమిత్తం వాయిదా తేదీ: 20-06-2024 కి అయి ఉన్నది ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గా ని పై కోర్టు నందు హాజరపడి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 20-06-2024

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
యం.గంగాధరరావు
కె.శివప్రసాదరావు
పిటిషనర్ తరపు అడ్వకేట్స్,
ఒంగోలు

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.243/2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Sattenapalli Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.

VERSUS

1.Annapureddy Parandama Reddy, S/o Pedda Shankar Reddy, Hindu, aged 36 years, Business and R/o D.No.5-13-24/1, Nagarjuna Nagar, Sattenapalli,Guntur(DT).
2.Annapureddy Pedashankar Reddy, S/o Venkateswara Reddy, Hindu, aged 58 years, Employee, W/as E.R.O, Southern power distribution, Sattenapalli, Guntur(DT) and R/o D.No.6-16, Nagarjuna Nagar, Sattenapalli, Guntur(DT).
3.Ganta Mary Margret, S/o Deva Sahayam, Christian, aged 49 years, Employee, W/as senior asst, Southern power distribution, APSPDCL, Guntur and R/o D.No.7-17-369/17, Mallikarjuna pet, Guntur.
4.Shaik Saida, S/o Saida, Muslim, aged 36 years, Business and R/o D.No.6-124, Near BSNL Exchange, Muppalla(MD), Guntur(DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 3,67,891/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.130/2019

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch, Represented by its Legal Manager/G.P.A.Holder J.Baji Guntur ... Disputant.

V/s

Banavathu.Koteswarao Naik and others ...Opponents
2.Ramavathu.Balu Naik, S/O Ramarao Naik, Hindu, Aged 42 Years, Employee, W/As S.C Railway, Loco Pilet, Piduguralla, Guntur(DT). And R/O D.No 2-192, Sugali Colony, Chilakaluripet, Guntur(DT).
3.Banavathu.Srikanth Naik S/O Tulasi Naik, Hindu, Aged 33 Years, Employee, W/As Assistant Line Man, Apspdcl Piduguralla(PO,MD), Guntur(DT). And R/O D.No 7-29, Singarayapalem Tanda(PO), Machavaram(MD), Guntur(DT).
4.Bhukya.Bhagavan, S/O Sakru, Hindu, Aged 35 Years, Employee, W/As Assistant Line Man, Apspdcl Piduguralla(PO,MD), Guntur(DT). And R/O 3-64, Gopalapuram Village, Kamepalli(MD), Guntur(DT).
5.Banavathu.Naga Venu Naik, S/O Tulisa Naik, Hindu, Aged 31 Years Employee, W/As As Assistant Line Man, Apspdcl Piduguralla(PO,MD), Guntur(DT). And R/O Singarayapalem Tana, Machavaram(MD), Guntur(DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 41,245/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.136/ 2019

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch, Represented by its Legal Manager/G.P.A.Holder J.Baji Guntur .. Disputant.

V/s

Rampati Pulla Rao & others ...Opponents
1.Rampati Pulla Rao, S/oVeera Bhadrudu, Hindu, aged 31 years, Pravite Employee, W/as S.B.I Bazar Bank Attander, R/o D.No. 6-288, Bank Bazar, Thummala chervu(P.O), Piduguralla(MD), Guntur(DT).
3.Tiyyagura Venkata Reddy S/o Punna Reddy, Hindu, aged 38 years, Bussiness W/as T.S Reddy Degree college Prinicpal Piduguralla. And R/o D.no.11-143 Panditivaripalm (PO), Piduguralla(MD), Guntur (DT).
4.Kandarapu Lakshmaiah S/o Venkata Ramaiah, Hindu, aged 32 years, Bussiness, R/o D.no 1-19-12-1, Chenchu vari Beebi Janamma Bazar, Janapadu, Piduguralla(MD), Guntur(DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 73,542/- against you are hereby Summoned /Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.241/2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Sattenapalli Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.

VERSUS

1. Bejawada Suresh, S/o Brahmam, Hindu, aged 37 years, Business and R/o D.No.2-16-12/5, Kota Centre, Narasaraopet, Guntur(DT).
2.Shaik Mabu Jani, S/o Suleman, Hindu, aged 36 years, Employee, W/as Conductor, APSRTC, Narasaraopet, Guntur(DT) and R/o D.No.2-7-311, Sattenapalli Road, Enugula Bazar, Narasaraopet, Guntur(DT).
3.Potturi Naga Phanindranath, Hindu, aged 28 years, Business and R/o D.No.20-2-40/1, Rangavaristreet, Narasaraopet, Guntur(DT).
4.Shaik Mastan Vali, S/o Khasim, Muslim, aged 40 years, Employee, W/as Points Man, SC Railway, Narasaraopet, Guntur(DT) and R/o D.No.1-33b, Merikapudi, Guntur(DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 79,032/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.32/2020

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch, Represented by its Legal Manager/G.P.A.Holder J.Baji Guntur ...Disputant.

V/s

Shiak Saida and others ...Opponents
1.Shaik Saida, S/o SK.Janu, Hindu, aged 57 years, Business and R/o D.No.8-251, Buda Mastan Bazar, Near SBI Bank, Piduguralla, Guntur(DT).
2.Dachepalli Shaik Mahammad Rasool, S/o Hassan, Muslim, aged 28 years, Business and R/o D.No.7-300, Main Road, Gundlapalle, Nakarikallu(MD), Guntur(DT).
3.Shaik Hussain, S/o Sk.Saida, Muslim, aged 32 years, Business and R/o D.No.8-256, Near SBI Bank, Piduguralla, Guntur(DT).
4.Shaik Mastan Vali, S/o Abdul Rasool, Muslim, aged 30 years, Business and R/o D.No.8-250/1, Near Buda Mastan Bazar, Piduguralla, Guntur(DT). ...Opponents.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.90,724/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , Palnadu DISTRICT
DISPUTE No.17/2023

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch, Rep by its LegalManager/G.P.A.Holder ....Disputant.

VERSUS

Bejawada Suresh and others
1.Bejawada Suresh .S/o Brahamam, aged 45 yers, D.no .2-16-12/5, Kotta Center, Kunisetty Lakshmaiah satram, Narasaraopet, Palanadu(Dt).
2.Potthuri Naga Phanindra nath S/o Bala Srinivasa Rao, Hindu, aged 55 years, R/o 2-2-401, Rangvarivedi, Narasaraopet, Palanadu(Dt).
3.Kothuri Suresh babu S/o Venkateswarlu, Hindu, aged 38years, R/o D.No.19-2-13/4, Pulupulavari veedi, vada bazar, Narasaraopet
4.Sk Mahu jani S/o Suleman, Muslim, Aged 38 Years, R/o D.No 217-3, Sattenapalli road, Narasaraopet. W/as Conductor in APSRTC,Narasaraopet Staff No.729617, Narasaraopet

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.1,57,842/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No 131/2019

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Vinukonda Branch, Rep by its LegalManager/G.P.A.Holder ...Disputant.

VERSUS

Dabbakuti Hymavathi and others
4.Karumanchi Mohan Rao, S/o Dhaniyelu, Christian, aged 51 years, Employee, W/as V.R.O, Vallabhapuram, Kollipara, Guntur(DT) and R/o D.No.19/47, Annavaram(V), Kollipara(MD), Guntur(DT).
5.Dabbakuti sambasiva rao S/o Venkatewarlu, Hindu, aged 35 years, Busness R/o Patel Nagr, 1st line, Bapatla(po&Md), Guntur(dt) (LR OF OPPONENT 1)
6.N Krishna Kumari D/o Venkateswarlu, Hindu, aged 30 years, R/o Patel Nagr, 1st line, Bapatla(po&Md), Guntur(dt) (LR OF OPPONENT 1) ...Opponents.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.1,30,997/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Court, this 18th day of May 2024.

DEPUTY REGISTRAR OF CHITS, Narasaraopet

గేదల దొంగలను పట్టించిన సిసి కెమెరా

అక్రమరవాణాపై పోలీసులు నిఘా పెరగాలని రైతుల వినతి

అర్ధరాత్రి సంతల్లో అక్రమ విక్రయాలు నిలిపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి - మేడికొండూరు

ఆరుబయట కట్టేసి ఉన్న గేదెలు

మేడికొండూరు మండలంలో గేదెల వరుస దొంగతనాలతో పాడి రైతులు లబోదిబోమంటున్నారు. లక్షల రూపాయల విలువ చేసే గేదలు పోవడంతో ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో వేసవి కాలంలో పంట పొలాలు బీడు వారటంతో, పాడి రైతులు తమ గేదెలను మేపు కోసం పొలాల్లోకి వదులుతారు. అవి బీడు భూముల్లో మేసి సాయంత్రం తమ తమ యజమానుల ఇంటికి చేరుతుంటాయి. దీనితో రైతులకు మేపు ఖర్చు తగ్గటంతో పాటు పాల ఉత్పత్తి పెరుగుతుంది. దీనిని అదునుగా భావించిన దొంగలు నిర్మానుష్య ప్రాంతాలలో గేదెలపై రెక్కీ నిర్వహించి వాటికి అడ్డు తగిలి అర్ధరాత్రి సమయాల్లో లారీలలో సంతలకు తరలించి వచ్చిన కాడికి డబ్బు దండుకుంటున్నారు. అనేక ప్రాంతాల్లో జరిగే ఈ సంతలు సైతం అర్ధరాత్రి అక్రమ వ్యాపారాలు జరగడంతో గేదెల దొంగలకు వరంగా మారింది. అర్ధరాత్రి గేదెల అక్రమ రవాణాలో పోలీసులు మామూళ్లు తీసుకొని ఏ విధమైన అడ్డంకులు లేకుండా సాగనంపుతున్నారు. ఫలితంగా నిరుపేద పాడి రైతులు లక్షల రూపాయల నష్టంతో లబోదిబోమంటున్నారు. ఇటీవల నెల రోజుల నుండి మేడికొండూరు మండలంలో మేడికొండూరు గ్రామానికి చెందిన ఒక రైతుకు సంబంధించిన నాలుగు గేదెలు, వెలవర్తిపాడు గ్రామ రైతులు రెండు గేదెలు, భీమినేనివారిపాలెం గ్రామ రైతు రెండు గేదెలు, పాలడుగు గ్రామ రైతువి 4 గేదెలు, కొర్రపాడు గ్రామ రైతువి 4 గేదెలు మొత్తంగా 16 గేదెలు సుమారు 15 లక్షల రూపాయల విలువ గల గేదెలు చోరీకి గురయ్యాయి. బాధిత రైతులు కలిసికట్టుగా ఏర్పడి అర్ధరాత్రి సమయాల్లో నిర్మానుష్య ప్రాంతాలలో నిఘా పెట్టారు. సోమవారం రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో పొలంలో కట్టేసిన గేదెల వద్దకు వచ్చిన దొంగలను పట్టుకున్న రైతులు మేడికొండూరు పోలీస్ స్టేషన్ లో అప్పచెప్పారు. ఇప్పటికే మేడికొండూరు పోలీస్ స్టేషన్ లో గతంలో జరిగిన గేదెల దొంగతనాల్లో నిందితులపై రెండు కేసులు నమోదు చేసి దొంగలను పట్టుకొని కోర్టులో హాజరు పరిచారు. అయినా మేడికొండూరు మండలంలో గేదెల దొంగతనాలు ఎక్కువ అవ్వడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి సమయాల్లో సంతలలో అక్రమ వ్యాపారాలను నివారించి పగటిపూట మాత్రమే లావాదేవీలు జరిగే విధంగా విధివిధానాలు రూపొందించి క్రయవిక్రయాలు జరపాలని పాడి రైతుల కోరుతున్నారు. అర్ధరాత్రి సమయాల్లో లారీల్లో అక్రమంగా రవాణా చేసే గేదెలను రాత్రి సమయాల్లో రహదారి వెంట ఉండే పోలీసులు విచారించి గట్టి నిఘా ఏర్పాటు చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

వడ్డేశ్వరం ఎలిమెంటరీ పాఠశాలలో

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, మంగళవారం ఎం.టి.ఎం.సి పరిధిలోని వడ్డేశ్వరం అచ్యుతరాయులు ఎలిమెంటరీ పాఠశాలలో టిడిపి గ్రామ నాయకులు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, షఉస్ ను తెలుగుదేశం నాయకులు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె ప్రసాద్, తెలుగుదేశం వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రహ్మణ్యం, నాయకులు కత్తిక శ్రీరాములు, షేక్ నాగూర్ వలి, వడ్డేశ్వరం పండు, షేక్ ఇమాంస, ఎస్ కే జానీ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన సుందరరావు

ప్రజాశక్తి-తాడేపల్లి

బిసి, మత్స్య శాఖ మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర టిడిపి బిసి సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ విజయవాడలోని మంత్రి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.శశిరాజ్, టి.సాంబయ్య, భాస్కర్, కోటేశ్వరరావు, టి.సురేష్, జి.చందు పాల్గొన్నారు.

కార్యకర్తల కష్టం మరువలేనిది : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో శాసనసభ్యురాలిగా తన గెలుపు కోసం టిడిపి కూటమి నేతలు ,కార్యకర్తల చేసిన కృషి మరువలేనిదని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళ వారం గోర్లవారిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో టిడిపి, జనసేన,బిజెపి నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. గళ్ళా మాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలో తానూ 51000 వేలు పై చిలుకు మెజారిటీతో గెలిచాను దాని వెనుక టిడిపి,జనసేన, బిజెపి నేతల కష్టం ఎంతో దాగి ఉందని, ఎన్నికల ప్రచారంలో అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా, ఇబ్బందులను ఎదుర్కొని పోలింగ్ రోజు అశాంతిని సృష్టించి ఎన్నికల్లో గెలవాలి అనుకున్న వైకాపా కుట్రలను, భగ్నం చేసి నన్ను ఎన్డీయే కూటమి నేతలు విజయ తీరాలకు చేర్చారని, దీనిని తానూ ఎప్పటికి మరువబోనని, ప్రతి కార్యకర్తను గుర్తించుకొని, వారికి సముచిత స్థానం కల్పిస్తానని చెప్పారు. కూటమి నాయకులు మన్నవ మోహన్ కృష్ణ, సింహాద్రి కనకాచారి, నిమ్మల శేషయ్య పాల్గొన్నారు.

జిల్లాలో రూ.17.08 కోట్ల పిఎం కిసాన్ నిధులు విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఉన్నతాధికారులు

భారత ప్రధాని నరేంద్రమోదీ పీఎం కిసాన్ 17వ విడత నిధులను మంగళవారం సాయంత్రం వారణాసి నుంచి రైతుల ఖాతాలకు జమచేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం లాంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ గోపాలకష్ణ ద్వివేది, వ్యవసాయ శాఖ కమిషనర్ సీహెచ్ హరి కిరణ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణకుమార్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగ న్నాద్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఆర్.శారదా విజయ లక్ష్మి వీక్షించారు. పీఎం కిసాస్ పథకం 2024-25 సంవత్సరానికి సంబంధించి మొదటి విడత రూ.2వేలు చొప్పున జిల్లాలో 85,400 మంది రైతులకు రూ.17.08 కోట్లు బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖ అధికారి రవీందర్, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా పీడీ రాజకుమారి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-గుంటూరు : సిపిఎస్, సిపిఎస్‌పై ప్రభుత్వ పున:సమీక్ష చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా కోరారు. సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమవేశంలో చాంద్‌బాషా మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్, జిపిఎస్ బిల్లు రద్దుపై పునరాలోచన చేసి, ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు. ఓపిఎస్ పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగులు కోరి, మెచ్చి తెచ్చుకున్న ఈ ప్రభుత్వ హయాంలోనే ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ఉద్యోగులు ఆశాభావంతో ఉన్నారన్నారు. కావున ప్రభుత్వం ఓపిఎస్ పునరుద్ధరించి ఉద్యోగుల పక్షపాతిగా నిలవాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి పెద్ద రత్తయ్య, మహిళా విభాగా ప్రధాన కార్యదర్శి సుమిత్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.112/2019
BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Macherla Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
VERSUS
Annam Dorababu & others
1.Annam Dorababu, S/o Babu Annam, Christain, aged 26 years, R/o D.no. B/2028, Hill Colony, Nagarjuna Sagar, Nalgonda(dt).
2.Chatla Haritha, D/o Yanadaiah, Christain, aged 31Years, Employee, W/S Office Subordinate at E/458, Hill colony, Nagarjuna sagar, Nalgonda(dt). And R/o D.NO E/458, Hill colony, Nagarjuna sagar, Nalgonda(dt).
3.Shaik Jakeer, S/o Abasjani, Muslim, aged 31 years, Employee, W/as Mesanger (Office Subardinate) In Government of Telangana, Nagarjuna sagar, Nalgonda(dt). and R/o D.no C/2002, Hill colony, Nagarjuna sagar, Nalgonda(dt).
4.Chatla.Venkateswarlu, S/o Kondaiah, Hindu, aged 52 years, Employee W/S Police conistable At, Nalgonda(dt), And R/o D.No B/825, Hill colony, Peddavoora, (po,md), Nalgonda(dt).
5.Panidam Prasadarao S/O Venkatarao, Hindu, Aged 54 Years, Employe W/S Typist in Chief engineer office Governament of Telangana Hil colony, Nagarjuna sagar, Nalgonda(dt). And R/O D.No B/2025, Canals, Hill colony, Nagarjuna sagar, Nalgonda(dt)
...Opponents.
Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.2,63,883/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.
Given under my hand and seal of the Court, this 18th day of May 2024.
DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No.155/2019
BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Macherla Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
Vs
Amera Mangamma & others ...opponents
1.Amera Mangamma, W/o Srinivasarao, Hindu, aged 34 years, R/o D.no.1-242, Palvai gate, Rentachintala, Guntur(dt)
2.Amera Srinivasarao, S/o.Ramaiah, Hindu, aged 81Years, Employee, W/S SUB-ENG, APSPDCL, Macharla(division), Guntur(dt). And R/O D.NO 1-242, Palvai gate, Rentachintala, Guntur(dt)
3.Mandalapu Narahari, S/o Apaiah, Hindu, aged 34 years, Employee, W/as Sr Asst In APSPDCL, Macharla(po,md), Guntur(dt) and R/o D.no. Nehru Nagar, Macharla(po,md), Guntur(dt)
4.Devedla Venkatrao S/o Venkateswarlu Hindu, aged 35 years, Employee W/SAsst Lineman in APSPDCL in Macharla (po,md), Guntur(dt) And R/O D.No Sagar Road, Gandhi Nagar, Macharla(po,md), Guntur(dt)
5. Katakavarajula Venkata Bhadra Chary S/O Krishnamachary, Hindu, Aged 33 Years, Employe W/S Asst Lineman in APSPDCL in Macharla(po,md), Guntur(dt), And R/O First Line Nehru Nagar, Macharla(po,md), Guntur(dt).
Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.26,650/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 22-06-2024 at O/o District Registrar, Narasarao pet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.
Given under my hand and seal of the Court, this 18th day of May 2024.
DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT
DISPUTE No: 248/2022
BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch, Rep by its Legal Manager/G.P.A.Holder. ...Disputant.
Vs
Pusala Raghavendra and Others
...opponent
1.Pusala Raghavendra, S/o Sambasiva Rao, Hindu, aged 31 years, Business and R/o D.No.8-18, Brahmanapalli, Thummalacheruvu, Guntur(DT).
2.Mannem Ramanjaneyulu, S/o Saidaiah, Hindu, aged 43 years, Employee, W/as Driver, APSRTC, Piduguralla, Guntur(DT) and R/o D.No.8-232, Brahmanapalli, Thummalacheruvu, Guntur(DT).
4.Pusala Appaiah, S/o Satyanarayana, Hindu, aged 47 years, Employee, Driver, APSRTC, Piduguralla, Guntur(DT) and R/o D.No.1-00, Brahamanapalli, Thummalacheruvu, Guntur(DT).
5.Pulibandla Ramanjaneyulu, S/o Nageswara Rao, Hindu, aged 40 years, Employee, W/as Driver, APSRTC, Piduguralla, Guntur(DT) and R/o D.No.8-304, Brahmanapalli, Thummalacheruvu, Guntur(DT).
Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.6,66,240/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 22-06-2024 at O/o District Registrar, Narasaraopet 10.30 AM. in the Morning, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.
Given under my hand and seal of the Court, this 18th day of May 2024.
DEPUTY REGISTRAR OF CHITS
Narasaraopet.

పబ్లిక్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, C/o yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur (D), A.P-522201 Ph : 0863-2958557, 92810 29467
ఈ ప్రకటనలోని వారి తాలూకా ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి పై సొసైటీ నందు తనఖా పెట్టి, సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా బ్యాంకుకు తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

వ.నెం.	పేరు	స్థిరాస్తి వివరములు
	Mrs. Mandapati Lakshmi Narasamma D/o Mandapati GopalaKrishna App No. 91252 Mobile No : 6361412653 Mr. Mandapati Viswanadh S/o : Mandapati GopalaKrishna App No. 91527 Mobile No : 8197993815 Mrs. Mandapati Ramadevi W/o : Mandapati GopalaKrishna App No. 91528 Mobile No : 7795874023	a) An extent of 152 Sq. yards of site in which Madras Terrace Daba House and ACC Pancha house there in TS No : 209,225, TS No. 83, New TS No. 893, 894, old ward No.-7 new ward No.12, Old Dr. No.16-24-10/2, Present Dr. No. 16-24-12, Assesment No. 20924/B situated at Akkena Pragada vari Street, Near Bodrai, Old Guntur - 522001 **Value : Rs.51.50 Lakhs.**

Guntur
Dt. 19/06/2024
Sd/- DVS PAVAN KUMAR
Branch Manager

ఎఎన్‌యు డిగ్రీ 5వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఏప్రిల్‌లో నిర్వహించిన డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మంగళవారం విడుదల చేశారు. బి ఎ, బి. కామ్, బీసీఏ, బిఎఓఎల్ కోర్సుల ఫలితాలు విడుదల చేశారు. ఈ పరీక్షలకు 11103 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 8899మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు పరీక్షల నియంత్రణాధికారి రెడ్డి ప్రకాష్ రావు మాట్లడుతూ ఫలితాలకు సంబంధించి రీ వెరిఫికేషన్ కు రూ. 1700లు, రీ వాల్యువేషన్ కు ఒక్కో పేపర్ కు రూ. 1240 చెల్లించి జులై 2వ తేదీలోగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కు అందజేయాలని, ఆ దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా మాత్రమే యు జి కో ఆర్డినేటర్ కు అందేలా పంపాలని పేర్కోన్నారు. ఫలితాలు వర్శిటీ వెబ్సైట్ www.anu.ac.in నుంచి పొందవచ్చునని తెలిపారు.

శాలువాలు, పూలదండలు తీసుకురావొద్దు

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

తనను కలవడానికి వచ్చే వారు శాలువాలు, పూలదండలు, బొకేలు తీసుకురావొద్దని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మంగళగవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రేమను వ్యక్తపరిచే క్రమంలో ఎవరైనా ఏదైనా తీసుకురావాలనుకుంటే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు తీసుకొస్తే మంచిదనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

నేడు రేపు ఐటిఐలలో ప్రవేశాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో 2024-25 సంవత్సరానికి ప్రవేశాల కోసం ఈనెల 19, 20 తేదీల్లో తెనాలి ప్రభుత్వ ఐటిఐ కాలేజిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు గుంటూరు ప్రభుత్వ ఐటిఐ సహాయ సంచాలకులు సాయివరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు ప్రభుత్వ ఐటిఐ కాలేజిలో ఎలక్ట్రీషియన్ 40 సీట్లు, ఫిట్టర్ 40 సీట్లు ఉన్నాయన్నారు. అలాగే మెకానిక్ మోటార్ వెహికల్ 24 సీట్లు, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ 24 సీట్లు ఉన్నాయన్నారు. 80 శాతం మెరిట్ ప్రకారం ప్రవేశాలు పొందవచ్చని, మెరిట్‌లో సీటు రాని విద్యార్థులు నిరాశ పడకుండా ఐఎంసి కోటాలో నిర్ణయించిన ఫీజు చెల్లించి అడ్మిషన్ పొందవచ్చన్నారు. ఇతర వివరాలకు 8978025794, 8333973929 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో 2024-25 సంవత్సరానికి గాను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 26వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్టు పల్నాడు జిల్లా కన్వీనర్ ఆర్.ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్ బాబు తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ 26న ఉదయం 10 గంటలకు మాచర్ల ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో కౌన్సిలింగ్ జరుగుతుందని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ తో కౌన్సిలింగ్ కు హాజరు కావలసి ఉందన్నారు.

ఉపాధి కార్యాలయంలో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక గుజ్జనగుండ్లలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 20వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రఘు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్‌మేళాలో భాష్యం స్కూల్స్ అండ్ కాలేజి, గోదావరి ఆంధ్రా కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, మిట్టపల్లి స్పినైర్స్ ప్రైవేటు లిమిటెడ్, స్వాతిలక్ష్మి గార్మెంట్స్ ప్రైవేటు లిమిటెడ్, సెలక్ట్ మొబైల్స్ కంపెనీలు హాజరవుతాయని తెలిపారు. టెన్త్, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, ఎంబిఎ, పిజి, ఎంఎస్‌సి అభ్యర్థులు, 18-35 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ, యువకులు వారి బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, జిరాక్స్, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ ఇంటర్వ్యూలు జరుగుతాయని, ఇతర వివరాలకు 9866822697, 8790790762 నంబర్లలో సంప్రదించాలన్నారు.

కొనసాగిన లోకేష్ ప్రజాదర్బార్

ప్రజాశక్తి-తాడేపల్లి :రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కొనసాగించారు. మంగళవారం కూడా బాధితులు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. లోకేష్ అందరి కష్టాలు వింటూ వారికి భరోసా ఇస్తున్నారు. భద్రతా సిబ్బంది పెద్దఎత్తున ఉన్నా ఆటంకాలు కల్పించకపోవడంతో ప్రజలు భారీగా తరలివచ్చి తమ ఇబ్బందులు చెప్పుకుంటున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఉండవల్లిలోని తన నివాసంలో గంట నుంచి గంటన్నర సమయం ప్రజాదర్బార్ కోసం కేటాయిస్తున్నారు. బుధవారం ఉదయం 6.30 నుంచి 7.30 వరకు మాత్రమే ప్రజాదర్బార్ ఉంటుందని లోకేష్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

లోకేష్‌కు సమస్యను వివరిస్తున్న వికలాంగుడు

పవన్‌కల్యాణ్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-తాడేపల్లి :రాష్ట్ర ఉప ముఖమంత్రి పవన్‌కల్యాణ్ సచివాలయానికి వెళ్తున్న సందర్భంగా తాడేపల్లి అండర్‌పాస్ వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన సిఎం, పవన్ ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చింపివేశారు. కార్యకర్తలు ఈ విషయాన్ని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కాన్వాయ్‌లోనే ఉండి చిరిగిపోయిన ఫ్లెక్సీని పరిశీలించారు. ఈ పద్ధతి మంచిది కాదని, కార్యకర్తలు సంయమనం పాటించాలని కోరారు. అక్కడ నుంచి సీతానగరం మీదుగా సచివాలయానికి వెళ్లారు.

పవన్‌కల్యాణ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న కూటమి నాయకులు, కార్యకర్తలు

జిజిహెచ్‌లో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డు

- **పది పడకలతో రోగులకు సేవలు - 40 పడకలకు సన్నాహాలు**
- **వార్డును ప్రారంభించిన డాక్టర్ కిరణ్ కుమార్**

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి చరిత్రలో తొలిసారిగా సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డును రోగులకు అందుబాటులో తీసుకుని వచ్చినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. మంగళవారం ట్రామా ఐసియు స్థానం లో కొత్తగా ఏర్పాటైనా సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో తొలిసారిగా సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి విభాగాన్ని రోగులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామని చెప్పారు. ట్రామా ఐసియు లో కేవలం నాలుగైదు పడకలు మాత్రమే ఉండేవని కొత్త ఆలోచన తో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వార్డుగా మార్చి పది పడకలును సిద్ధం చేశామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో పొదిల ప్రసాద్ బ్లాక్‌లోని నాలుగో అంతస్థులో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి 40 పడకలును సిద్ధం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. లివర్ గ్యాస్ట్రో ఎంటరాలజి ఆపరేషన్లు, క్లిష్టమైన ఆపరేషన్లు కూడా చేసేందుకు సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వ్యాధితో బాధపడే రోగులు గతంలో తిరుపతిలోని సిమ్స్‌కు, తెలంగాణలోని హైదరాబాద్‌కు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడేదని అన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఏర్పాటు చేయాలనీ వైద్య ఆరోగ్య స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం టి కృష్ణ బాబు, డి ఎం ఈ డాక్టర్ నరసింహం నిర్ణయం మేరకు ఈ విభాగాన్ని కొత్తగా ప్రారంభించామన్నారు. ఈ విభాగం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి పోస్టులు ఉండటంతో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టును గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించే విధంగా వారు శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. అడ్వాన్సుడ్ గ్యాస్ట్రో ఎంటరాలజి, లివర్ క్యాన్సర్ ఆపరేషన్లు ఎక్కువగా జనరల్ సర్జరీ విభాగం వైద్యులు మాత్రమే చేసే వారని ఆయన

ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

గుర్తు చేసారు. నిష్ణాతులైన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి విభాగం వైద్యులు లేకపోవడం వల్ల దీనికి సంబంధించిన ఆపరేషన్లు చేయడానికి అవకాశం లేకుండా పోయిందని, ఈ పరిస్థితిలో కొత్తగా సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్ అందే కోటి వెంకటేశ్వరావు రావడం వల్ల క్లిష్టమైన ఆపరేషన్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ఏపీ ఐటి మంత్రి నారా లోకేష్ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహమ్మద్, గల్లా మాధవి ఆదేశాల మేరకు ఈ విభాగాన్ని మరింతగా ముందుకు తీసుకుని వెళ్ళేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నటు వివరించారు. ఈ విభాగాన్ని మరింతగా పటిష్టం చేసేందుకు ఒక ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సిబ్బందిని కేటాయించాలని కూడా ప్రభుత్వానికి లేఖ రాస్తామని అయన అన్నారు. ఈ విభాగానికి ప్రత్యేక ఆపరేషన్ థియేటర్‌ను కూడా కేటాయించనున్నట్లు అయన చెప్పారు. సోమ , బుధ, శుక్ర వారాల్లో ఓపి ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను ఇక్కడే వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, ఏపీ ఎం ఎస్ ఐ డి సి అధికారులు శ్రీధర్, రత్తయ్య, సత్యం నర్సింగ్ సూపరింటెండెంట్ లు ఆషా సజని, గంగమ్మ పాల్గొన్నారు.

3వ తేదీలోగా అభ్యర్థులు జమా, ఖర్చులివ్వాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :సార్వత్రిక ఎన్నికలు-2024లో పల్నాడు జిల్లాలో బరిలో నిలిచిన అభ్యర్థుల ఎన్నికల జమా ఖర్చుల వివరాలను వచ్చే నెల 3వ తేదీ లోగా నిర్ణీత నమూ నాలో అందజేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. వినా యకం అభ్యర్థులు, వారి ఏజెంట్లకు సూచిం చారు. మంగళవారం నరసరావుపేట కలెక్టరేట్‌లో అభ్యర్థులు వారి ఏజెంట్లు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల జమా ఖర్చులకు వచ్చిన వివరాలను సంబంధిత నమూనాలో షెడ్యూలలో అఫిడవిట్లలో అందజేయాలన్నారు. అందజేసిన నివేదికలను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు పంపవలసిన అవసరం ఉందన్నారు. బరిలో నిలిచిన అభ్యర్థులు తప్పకుండా రోజువారి జమా ఖర్చుల వివరాలను నామినేషన్ ప్రక్రియ నుండి కౌంటింగ్ ప్రక్రియ వరకు అందజేయాలన్నారు. జమా ఖర్చుల వివరాలు ఇవ్వని అభ్యర్థులను బ్లాక్ లిస్ట్‌లో నిలిపి 6 ఏళ్ల వరకు ఎన్నికలలో పోటికీ అనర్హులు అవుతా రన్నారు. భారత ఎన్నికల కమిషన్ నియమించిన వ్యయ పరిశీలకుల సమక్షంలో జమ ఖర్చుల వివరాలను సమీక్షించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి గరిష్టంగా రూ 40 లక్షలు, పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి రూ 95 లక్షల లోపల వ్యయ పరిమితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి ఎన్నికల పరిశీలకులు నాగ శ్రీనివాస్, వరద సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం

అరుంధతిరాయ్‌పై ఉపా చట్టం ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు ఉన్న రచయిత్రి అరుంధతిరాయ్‌పై పద్నాలుగేళ్లనాటి ఓ కేసును తిరగదోడి ఆమె మీద ఏకంగా ఉపా ప్రయోగానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా అనుమతించటాన్ని ప్రతి ఒక్కరూ నిరసించాలని అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. కాశ్మీర్ కేంద్రీయ యూనివర్సిటీలో అంతర్జాతీయ న్యాయశాస్త్ర మాజీ ప్రొఫెసర్ షౌకత్ హుస్సే న్‌తో పాటు ఈ క్రూరమైన చట్టం కింద అరుంధ తీరాయ్‌ని విచారించటానికి ఢిల్లీ పోలీసులకు అనుమతి ఇచ్చిన గవర్నర్ ఇప్పుడు ఉపా కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు. సాధ్యమైనంత వేగంగా అరుంధతిరాయ్‌ని నిర్భంధంలోకి నెట్టివేయటానికి కేంద్రపాలకులు ఉత్సాహంగా ఉన్నారని విమర్శించారు. ఢిల్లీలో 2010లో జరి గిన సదస్సులో అరుంధతిరాయ్ తదితరులు కాశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించేలా ప్రసంగించారని, సభ జరిగిన పద్నాలుగేళ్ల తర్వాత కేసు పెట్టారన్నారు. వక్తల ప్రసంగాల అనంతరం కాశ్మీర్ ప్రజలు రెచ్చిపోయిన దాఖలాలే లేవన్నారు. అరుందతీరాయ్ తన ప్రసంగంలో కాశ్మీర్ అంతర్జాతీయ స్థితి, హోదా, ప్రజల రాజ్యాంగ హక్కుల విశ్లేషణకు ప్రయత్నించారని, పార్టీల నాయకుల్లా భావోద్వేగాలను రెచ్చ గొట్టే పని చేయలేదన్నారు. కావున తక్షణమే ఆమెపై ఉప చట్టాని ఉపసంహరించుకోవాలని అన్నారు.

రాజధానిలో భూములన్నాయా... జాగ్రత్త...

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధాని అమరావతిలో భూములున్న యజమానులు జాగ్రత్త పడాల్సిందే అంటున్నారు స్థానికులు. వైసిపి ప్రభుత్వం ఓడిపోయి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అమరావతి రాజధానిగా కొనసాగిస్తామని సిఎం ప్రకటించారు. ఆ మేరకు ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గతంలో కంటే రేట్లు సగానికి సగం పెరిగాయి. రూ.2 కోట్లు ఉన్న భూమి ధర ఏకంగా రూ.3.5 కోట్లకు చేరింది. గజం భూమి ఉన్నా కబ్జా చేయడానికి కబ్జాదారులు సిద్ధంగా ఉన్నారు. రాజధాని మాస్టర్‌ప్లాన్‌కు ఆనుకొని ఉన్న తాడేపల్లి ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఇటీవల తాడేపల్లిలో ఉడా ప్లాన్ అప్రూవల్ పొంది అన్ని రికార్డులు ఉన్న భూమిని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నించారు. తమ భూమి కాదని తెలిసినా భూమిలోకి ప్రొక్లెయినర్లు తీసుకెళ్లి భూమి చదును చేసే పని చేపట్టారు. విషయం తెలుసుకున్న భూయజమాని ఆప్రాంతానికి చేరుకుని పనులు నిలుపుదల చేయించారు. తెనాలి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఈ భూమి తనదంటూ తాడేపల్లికి చెందిన కొందరి అండతో ఆ భూమిలోకి ప్రవేశించడానికి సిద్ధమయ్యారు. ఈ భూమి తనదని, 80లో రాసుకున్న గొలుసు కట్టు డాక్యుమెంటు తెచ్చి అసలైన యజమానితో వాదించాడు. 80లో మీ తాతల మీద ఉన్న భూమి ఇప్పటికి నాలుగు చేతులు మారిందని, ఇప్పుడు తమ ఆధీనంలో ఉందని, మీరు ఉడాకు వెళ్లి వివరాలు సేకరించుకోవచ్చని టిఎల్ నెంబర్‌తో సహా చెప్పడంతో అక్కడ నుంచి జారికున్నారు. కుంచనపల్లి అరవింద హైస్కూల్ సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న కొద్దిపాటి స్థలాన్ని ఇటీవల కొందరు ఆక్రమించారు. అది కూడా వివాదాస్పదమై విషయం పోలీసుల దాకా చేరింది. పేదలకు చెందిన అసైన్డ్ భూముల కొంతమంది కన్నేశారని తెలిసింది.